
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 234 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.21.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించే బడ్జెట్

హైదరాబాద్ అమృత్ తెలంగాణ:రాబోయే ఆర్థిక సంవత్సరాని(2026-27)కి తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించేదిగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈసారి పద్దులో అభివృద్ధి, సంక్షేమ రంగాలకు తగు ప్రాధాన్యతనిచ్చామని ఆయన తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రతిపాదించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి... మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బడ్జెట్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేశామన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యానికి అనుగుణంగా వివిధ రంగాలకు నిధులను కేటాయించామని తెలిపారు. అన్ని వర్గాలను సంతృప్తి పరిచే విధంగా పద్దును రూపొందించామని వివరించారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి జీవిత బీమాను ప్రవేశపెట్టామని వెల్లడించారు. తద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల బీమాను అందించబోతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 1.15 కోట్ల కుటుంబాలకు లబ్ది చేకూరనుందని తెలిపారు.

విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలకు, ప్రజారోగ్య సంరక్షణకు అత్యధిక నిధులు కేటాయించామని చెప్పారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్రంలో కూడా మార్పులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ప్రీ ప్రైమరీ నుంచి ప్లస్ టు వరకు విద్యార్థులు ఒకే చోట ప్రభుత్వ స్కూళ్లలో చదివే విధంగా నూతన విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు. అప్పులు, ఆదాయాలకు సంబంధించిన అన్ని అంశాలను పారదర్శకంగా బడ్జెట్‌లో పొందుపరిచామని సీఎం చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజా ప్రభుత్వం చేసిన అప్పు రూ.3.47లక్షల కోట్లని వివరించారు. ఇందులో నుంచి గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకే 3.30 లక్షల కోట్లు చెల్లించామన్నారు. వివిధ విభాగాల్లో ఉన్న



లీకేజీలను అరికట్టటం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబడతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదముద్ర...

కాగా రాష్ట్ర బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శుక్రవారం ఉదయం 10.15 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ ప్రారంభమైంది. పద్దుపై వెంటనే చర్చించి, ఆమోదముద్ర వేశారు.

## భూదాన భూములను పేదలకు పంపిణీ చేయండి



హైదరాబాద్ అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో 1.59వేల ఎకరాల భూదాన భూములు నిరుపయోగంగా ఉన్నాయనీ, అవి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఐ, తెలంగాణ సర్వోదయ మండలి కోరింది. ఈమేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వాటిని వెంటనే నిరుపేదలకు పంపిణి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సీపీఐ నాయకులు అజీజ్ పాషా, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ ఉన్నారు. భూదాన బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. 31 ఎకరాల భూదాన భూములను సామజిక -- ఆర్థిక సర్వే చేసి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో ఉన్న దాదాపు 15వందల మంది ఇండ్లులేని నిరుపేదలకు పట్టాలు పంపిణి చేయాలని వారు కోరారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఈ భూముల్లో కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారనీ, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ భూములను గూడులేని పేదలకు పంపిణీ చేయాలని చెప్పారు. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన భూదాన భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వం అధీనంలో పెట్టుకోవాలని అఖిల భారత సర్వ సేవా సంఘం చేసిన సిఫార్సుల మేరకు భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు చేసి మొత్తం భూదాన భూములను పేదలకు పంపిణి చేయాలనీ వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## నిరాశ పర్చిన బడ్జెట్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజలను తీవ్రంగా నిరాశ పరిచిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. 2026-27 బడ్జెట్‌పై అసెంబ్లీ మీడియా హాల్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీలకు రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా ఘోరీ కట్టిందని విమర్శించారు. 20 పేజీలు పెంచారు, రూ.20 వేల కోట్ల బడ్జెట్ పెంచారు తప్ప ఆరు గ్యారంటీల ప్రస్తావన గానీ, నిధుల కేటాయింపు గానీ చేయలేకపోయారని తెలిపారు. కాగితాల మీద అంకెలు ఉన్నాయి తప్ప, ప్రజల కష్టాలు తీర్చడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ డిక్లరేషన్లు ఓట్ల కోసమే తప్ప ఆ వర్గాల అభివృద్ధి కోసం కాదని బడ్జెట్ నిరూపించిందని చెప్పారు.

గత బడ్జెట్‌లో చెప్పిన పథకాలు అమలు చేయలేదనీ, ఈసారి అవే పెట్టారని గుర్తు చేశారు. పోయిన బడ్జెట్‌లో రాజీవ్ యువ వికాసం కోసం రూ.ఆరు వేల కోట్లు కేటాయించారనీ, ఈసారి కూడా అవే నిధులు కేటాయించారని వివరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలోనూ అదే జరిగిందని అన్నారు. ఒక్క రూపాయి ఇవ్వలేదనీ, పైసా ఖర్చు చేయలేదని చెప్పారు. అంకెల గారడీ తప్ప కేటాయింపుల విషయంలో, ఖర్చు విషయంలో చిత్తశుద్ధి లేదని అన్నారు. ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ పేరు చెప్పి వారి ఆత్మ క్షోభించేలా చేస్తున్నారని చెప్పారు. రెండు పంటలకు బోనస్ ఇచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఇది దగాకోరు బడ్జెట్ అనీ, అన్ని వర్గాల ప్రజలనూ నిరాశ పర్చిందని అన్నారు.

రైతుబీమాకు కాంగ్రెస్ రాంరాం : నిరంజన్‌రెడ్డి

రైతుబీమాకు కాంగ్రెస్ ప్రభుత్వం రాంరాం పలికిందని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. రైతుబీమాకు ప్రత్యామ్నాయంగా 1.15 కోట్ల కుటుంబాలకు రూ.ఐదు లక్షల జీవిత భీమా అని ప్రకటన చేసిందని గుర్తు చేశారు. రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు మాత్రమే అని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. రైతుబీమా ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ నాటకమని తెలిపారు.

ఉద్యోగులను నిరాశపర్చిన బడ్జెట్ : దేవీప్రసాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగులను నిరాశ పర్చిందని ఉద్యోగ సంఘాల మాజీ చైర్మెన్ జి దేవీప్రసాద్ తెలిపారు. పీఆర్సీ కోసం గత రెండేండ్లుగా ఎదురు చూస్తున్న ఉద్యోగులకు పీఆర్సీ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఐదు డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయని వివరించారు. రిటైర్ అయిన ఉద్యోగులకు రావాల్సిన పెన్షన్ ప్రయోజనాలు అందక 80 మంది మానసిక వేదనతో మరణించినా ప్రభుత్వం స్పందించకపోవడం అమానవీయమని తెలిపారు. పీఆర్సీ, డీఏలు, రిటైర్‌మెంట్ బకాయిలు ఎప్పుడు విడుదలవుతాయో తెలియని పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ : కిశోర్‌గౌడ్

బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె కిశోర్‌గౌడ్ విమర్శించారు. ఒకవైపు 42శాతం రాజకీయ రిజర్వేషన్ల విషయంలో మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు, బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను ఓసారి చదవాలని సూచించారు. ఇది సంక్షేమ బడ్జెట్ కాదనీ, ప్రభుత్వ పెద్దల కమీషన్ల బడ్జెట్ అని అన్నారు.

## ఫేక్, రివిజన్, ఫ్యాబ్రికేటెడ్ బడ్జెట్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్, రివిజన్, ఫ్యాబ్రికేటెడ్ బడ్జెట్ ప్రవేశపెట్టిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా రంగాలకు గతేడాది నిధులనే అక్షరం మార్చకుండా కొత్త బడ్జెట్‌లో పెట్టారనీ, విజన్ లేని బడ్జెట్ గనుకే ఇది రివిజన్ బడ్జెట్ అని ఎద్దేవా చేశారు. ఏటా బీసీలకు రూ.20 వేల కోట్ల కేటాయిస్తామని 4 శాతం నిధులతో మోసం చేశారన్నారు.

దాదాపు రూ.8.64 లక్షల కోట్లు అప్పు చేసిన రేవంత్ సర్కార్ ఒక్కో కుటుంబంపై రూ.9 లక్షల భారం మోపిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం చేసిన అప్పులతో ప్రజలకు ఒరిగిందేమి లేదని కొట్టిపారేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలన్ని ఫేక్ అనీ, అందుకే ఆయన ఇక నుంచి రాహుల్ ఫేక్ అని విమర్శించారు. ఉద్యమకారులను విస్మరించారనీ, ఇందిరమ్మ ఇండ్లకు గతేడాదితో పోలిస్తే రూ.7 వేల కోట్లు కోత విధించారని విమర్శించారు. సింగరేణి, ట్రాన్స్, జెన్‌కోలకు ఇవ్వాల్సిన రూ.1.50 లక్షల కోట్లను వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. టీచర్ల నియామకాలు లేకుండా యంగ్ ఇండియా స్కూళ్లను నిర్మించి ఏం ప్రయోజనం? అని ఆమె ప్రశ్నించారు.

రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం రూ.50 వేల కోట్లలోపేననీ, సంపద ఎలా సృష్టిస్తారని ప్రశ్నించారు. రెవెన్యూ సర్ ప్లస్, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో అంచనాలను పెంచి ప్రజలను మోసం చేశారని కవిత దుయ్యబట్టారు. యంగ్ స్కిల్స్ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో 64 వేల మంది నమోదు చేసుకున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారనీ, వాస్తవానికి స్కిల్ యూనివర్సిటీలో 960 మంది మాత్రమే నమోదు చేసుకున్నారని తెలిపారు. వెంటనే యూనివర్సిటీ వెబ్‌సైట్‌లోని తప్పుడు సమాచారాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో అవకాశం దక్కని రంగాలకు ప్రాధాన్యతనిచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచించాలని కవిత డిమాండ్ చేశారు.

విద్యాసాగర్ అక్రమాలపై విచారణ

స్త్రీనిధి విభాగంలో 14 ఏండ్లుగా ఉన్న విద్యాసాగర్ ను తొలగించాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్‌ను, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలను మేనేజ్ చేసి విద్యాసాగర్ ఉద్యోగంలో కొనసాగుతున్నారని ఆమె ఆరోపించారు. ఆయన చేసే అక్రమాలపై విచారణ కమిషన్ వేసినప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. వెంటనే మంత్రి సీతక్క విచారణ చేయించి విద్యాసాగర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.

## డ్రగ్స్‌పై బీజేపీ ఎందుకు నోరు మెదపదు?



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రగ్స్ కేసు విషయంలో బీజేపీ ఎందుకు నోరు మెదపటం లేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలను వాడుతూ ఇటీవలే మాజీ ఎమ్మెల్యే, మరో ఎంపీ అడ్డంగా దొరికిపోయారని ఆయన గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మహేశ్ మీడియాతో మాట్లాడుతూ...డ్రగ్స్‌పై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని అన్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు కుప్పలు తెప్పలుగా దొరికిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి చెందిన యువ నాయకుడి బృందం మొత్తం ఈ కార్యకలాపాల్లో మునిగి తేలుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది ఫామ్ హౌజ్‌లో దొరికితే, ఆయన సన్నిహితుడు దుబాయ్ కు పారిపోయాడని గుర్తు చేశారు. మరికొందరి నేతల వ్యవసాయ క్షేత్రాల్లో కోళ్ల పందాలు నడుస్తున్నాయని తెలిపారు. ఇంత జరుగుతున్నా బీజేపీ నేతలకు ఎందుకు పట్టటం లేదని నిలదీశారు.

## జూన్ 26 నుంచి జూలై 7వరకు గోదావరి పుష్కరాలు

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా 'కుంభమేళా' తరహాలో ఈ పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ పుష్కరాల నిర్వహణ , రోడ్ల విస్తరణ, కొత్త ఘాట్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలో ఒక ప్రత్యేక క్యాబినెట్ సబ్-కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ గోదావరి పుష్కరాల నిర్వహణ కొరకు ఈ బడ్జెట్ లో 500 కోట్ల రూపాయలు వ్యయం కానున్నట్టు అంచనా వేసింది.



# శాంతినగర్ PHCలో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



రిజిస్టర్ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపులో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆయన స్వయంగా పరిశీలించి, చికిత్స వివరాలపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇటువంటి స్పెషలిస్ట్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, దీని ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు నిపుణులైన వైద్యులతో సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా క్యాంపులలో గుర్తించిన రిఫరల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులకు సూచించారు. దంతన్‌పల్లి పిహెచ్సిలో గుర్తించిన 10 మంది కంటి వ్యాధిగ్రస్తులలో 5 మందికి రిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా ఆపరేషన్లు చేయించినట్లు గుర్తు చేశారు. నేటి క్యాంపులో కూడా పీడియాట్రిక్, కార్డియాలజీ సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు రిఫర్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, మరో 5–6 రోజుల్లో అదనపు కార్మికులు అందుబాటులోకి వస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచడానికి సిఎస్ఆర్ నిధులతో మరిన్ని స్వచ్ఛ ఆటోలను సమకూర్చుతామని వెల్లడించారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నిరోధించేందుకు 'గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల' వద్ద సీసీటీవి కెమెరాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు, జిల్లా ప్రజలకు రంజన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక లో భాగంగా 33 వార్డు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు రోడ్డా వాసవి – రవి దంపతుల గృహ ప్రవేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం 35, 33 వ వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ వార్డుల కౌన్సిలర్లు మౌనిక, సయ్యద్ మెహబూబ్, సుచిత, జ్యోతి, నర్మదా, వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, లబ్ధిదారులు, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో కాలసూచి 2026 ఆవిష్కరణ



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు బోధనలో ఉపయోగపడేలా రూపొందించిన కాలసూచిని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. సాంఘిక శాస్త్ర బోధనలు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విద్య ప్రమాణాలు బోధనా పద్ధతులు, బోధన సోపానాలు, వర్తమాన అంశాలు,

తదితర అంశాలతో ఈ డైరీ రూపొందించబడిందని ఉపాధ్యాయులకు ప్రతిరోజు ఉపయోగపడేలా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా కృత్రిమ మేద సాంకేతికత ద్వారా తయారుచేసిన ఆటల ద్వారా బోధన పద్ధతులను తయారు చేసిన ఉపాధ్యాయుడు సంతోష్ కుమార్ కు IIT మద్రాస్ నుండి పొందిన సర్టిఫికెట్ ను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ భేదొడ్కర్, ప్రధాన కార్యదర్శి ఓర్స రాజేందర్, అధ్యక్షులు గోవర్ధన్, సభ్యులు స్వామి, రమేష్, నీరజ్, అమోల్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు: కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన రంజాన్ మాసం క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ ఈ పండుగ సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఆకలి విలువను తెలుసుకొని పేదవారికి సహాయం చేయాలనే సందేశాన్ని రంజాన్ అందిస్తుందని అన్నారు. జిల్లాలో మత సామరస్యానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్ ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలు, మసీదుల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులందరూ ఈద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొని ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశానికి హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్ భూ సేకరణ, రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జ నిర్మాణాల పురోగతి, తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్ గంగా నది పరివాహక ప్రాంతాల మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ఆకస్మిక తనిఖీలు చేయాలని, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు టోకెన్ పద్ధతి ద్వారా ఇసుకను ఉచితంగా అందించాలని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్, చనాక– కోరట ప్రాజెక్టుల నిర్మాణం కొరకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేసి గడువులోగా అందించాలని ఆదేశించారు. పట్టాదారులు, సాగుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జి ద్వారా ఇల్లు కోల్పోయి, ఇప్పటి వరకు పరిహారం బాధితులకు వెంటనే అందజేయాలని ఆదేశించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ రాజు, సంబంధిత మండల తహసీల్దార్లు, ఇంజనీరింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్ఆర్ఈజీఎస్ మెటీరియల్ వ్యయం, వివిధ పెండింగ్ పనుల పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండలం, విభాగం వారీగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వినియోగించుకుంటూ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నిధుల వ్యయంలో పారదర్శకత ప్రదర్శించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరామ్, ఏఈఈలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లింల కోసం శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఖానాపూర్ లోగల జోహరా మస్జీద్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.





ప్రార్థనలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లింల కోసం శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఖానాపూర్ లోగల జోహరా మస్జీద్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ తో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ముస్లీం సోదరులకు పండ్లను తినిపించి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రంజాన్ పండగను స్నేహ సంబంధాలతో జరుపుకోవాలని ముందస్తుగా ఈద్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో ఫహీమ్ ,డాక్టర్ గౌస్, అలీమ్ ,అయూబ్, చోటూ, నజీజ్, ముర్తుజా, అజీజ్ అఫ్సర్ ఖాన్ , శివాజీ కాంబ్లే తదితరులు ఉన్నారు

# నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ ఈద్ కిడ్స్ పంపిణీ

## హిమ్మత్ రావు పటేల్ జ్ఞాపకార్థం పంపించేసిన కుమారుడు మోతిలాల్ పటేల్...



ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు నిత్యవసర సరుకులను అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 20 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల్ బూర్గుపల్లి కె స్వర్గీయ ఇమ్మత్ రావ్ స్మారకార్థం చాక్ పల్లి గ్రామం తో పాటు కల్లూర్ అర్లి గ్రామాలలో సామాజికవేత్త జాదవ్ మోతిలాల్ పటేల్ ఆధ్వర్యంలో ఈద్ కిడ్స్ పంపిణీ చేశారు నిరుపేద కుటుంబాలకు ఈద్ పండుగ ఘనంగా జరుపుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలిగి శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సునీల్ రెడ్డి పురుషోత్తం సామాజిక కార్యకర్త సయ్యద్ కలీంతదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల రుణాలు గోల్ మాల్!




భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి మహిళా సంఘాల తీసుకున్న రుణాల విషయంలో, తిరిగి చెల్లించే విషయంలో రూ.లక్షలు గోల్ మాల్ అయినట్టు సమాచారం. ఈ గోల్ మాల్ అవినీతి నిజానిజాలు తేల్చడానికి మున్సిపల్, మెప్మాలు, పోలీసు అధికారులు బ్యాంకు అధికారుల దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నారు. భువనగిరి పట్టణంలోని కెనరా బ్యాంకు మహిళా సంఘాలకు రుణాలు అందజేసింది. మహిళా సంఘాలను సజావుగా నడవడానికి ఆర్పీలు, ఆరిపీలపై మెప్మా అధికారులు పర్యవేక్షణ ఉంటుంది. పర్యవేక్షణ ఉన్నప్పటికీ బ్యాంకు రుణాల విషయంలో సరైన విధంగా మహిళా సంఘాల సభ్యులకు అందలేదు. సకాలంలో బ్యాంకులు రుణాలు తీసుకొని చెల్లించకపోవడంతో ఆ సంఘాలకు సంబంధించిన సుమారు 30 సంఘాలకు రుణాలు సకాలంలో కట్టనందున నోటీసులు అందజేసినట్లు తెలిసింది. రుణాలు తీసుకున్న వారు ఎందుకు కట్టడం లేదని నోటీసులతో పాటు అధికారులు ఫీల్డ్ మీదికి వెళ్లారు. దీంతో ఈ సంఘాలలో కొన్ని సంఘాలు డబ్బులు తీసుకోలేదని, మరికొందరు డబ్బులు తీసుకుని రెగ్యులర్ గా కడుతున్నామని బ్యాంకు అధికారులకు వివరించినట్లు తెలిసింది. చాలాకాలంగా డబ్బులు చెల్లించని రుణ గ్రహీతల ఇండ్ల వద్దకు బ్యాంకు అధికారులు రెండు రోజులుగా వెళుతూ వివరాలు సేకరిస్తున్నారు. హనుమాన్ వాడ, గార్లపాటి జగ్గయ్య నగర్ లలో అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. మెప్మా అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. మహిళా సంఘాల లీడర్లు ఆర్పీలు కలిసి ఏమైనా అవినీతికి పాల్పడ్డారా అనే విషయాలను చర్చిస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్, మెప్మా, పోలీసు బ్యాంకు అధికారులు విచారణ జరుపుతున్నారు. కెనరా బ్యాంకులో డబ్బులు చెల్లింపు విషయంలో తమ మహిళా సంఘం పేరుతో తీసుకున్న రుణాల డబ్బులు ఆర్పీలు సకాలంలో బ్యాంకులో కడుతున్నారా లేక ఆర్పీలు వాటిని వాడుకున్నారా అనే విషయంపై మహిళా సంఘాల గ్రూపు లీడర్లు సభ్యులు ఆరా తీస్తున్నారు. భువనగిరి పట్టణంలో ప్రస్తుతం ఒక సంచలన వార్త.

విచారణ జరుపుతున్నాము: మితిన్ రాజ్, బ్యాంకు మేనేజర్

బ్యాంకులో రుణాలు తీసుకొని ఆ రుణాలను సకాలంలో చెల్లించని మహిళా సంఘాల పై విచారణ జరుపుతున్నాం. కొందరు తమ రుణాలు సకాలంలో చెల్లిస్తున్నామని తెలియజేస్తున్నారని దీనిపై సోమవారం పూర్తి వివరాలు తెలుసుకొని సమాచారం అందిస్తామన్నారు.

# నూతన పాలకవర్గానికి కనకదుర్గ ఆలయ కమిటీ ఘన సన్మానం

ఆలేరు టౌన్ అమృత్ తెలంగాణ: ఆలేరు పట్టణంలో శుక్రవారం శ్రీ కనకదుర్గ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో పురపాలక సంఘం చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు పాకాల మౌనిక, మరియమ్మ, బీజన కళ్యాణి, జెట్ట నీరజ, పాషికంటి సంపత్, బోట్ల సంపత్, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్ లని శాలువాతో ఘనంగా సన్మానించారు. అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, కొలుపుల హరినాథ్,నీలం పద్మ వెంకటస్వామి, బేతి రాములు, మంగ నరసింహులు, కే సాగర్ రెడ్డి, ఎగిడి శ్రీశైలం, ముదిగొండ శ్రీకాంత్ , పాకాల హరీష్, వడ్డేమాన్ నరేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగొండలో నూతన మదీనా మస్జిద్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు ముఖ్యఅతిథిగా హాజరైన ఆడే గజేందర్

## నేరడిగొండ మదీనా మస్జిద్ వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనుల కోసం 3 లక్షల రూపాయలు మంజూరు - ఆడే గజేందర్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ పట్టణ కేంద్రంలోని నూతన మదీనా మస్జిద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ముస్లిం సోదరులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ సౌహార్దానికి, సహనానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని చెప్పారు మదీనా మస్జిద్ వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనుల కోసం 3 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ వకీల్, మదీనా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, బోథ్ ఆత్మ డైరెక్టర్ మున్నీర్ అహ్మద్, యువ నాయకులు యండి సద్దాం,షేక్ యూసఫ్,ఖాజా భాయ్, మౌజన్ ఖలీం,సలీం,సయ్యద్ అన్వర్,సయ్యద్ సబీర్, జహీర్, ఇర్ఫాన్, షేక్ యూసఫ్,జబ్బర్,అర్షద్,షేక్ తాజముల్,సయ్యద్ ముక్తియార్,యూనుస్,రఫీ,యువకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యుడికి సన్మానం

## ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలి ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్



కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యున్ని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

నిర్మల్ జిల్లా భైంసా మార్చ్ 20 అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నారాయణ రావు పాటిల్, నివాసంలో నూతనంగా నియమించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభులుగా మీర్జాపూర్ గ్రామ పంచాయతీ. తాజా మాజీ సర్పంచ్ ఎడ్కే. వినోద్ కుమార్,ను జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించిన శుభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పాటిల్ శాలువాతో సన్మానించడం జరిగింది పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అమలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు పూర్తిగా ప్రజలకు అందినపుడే మంప్రభుత్వానికి మనకు మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని కొనియాడారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముధోల్ బ్లాక్ అధ్యక్షులు. శంకర్ చంద్రే,. మలేగం మాజీ . సర్పంచ్ సట్వాజి సాంగే. హాస్గుల్ మాజీ సర్పంచ్ ప్రకాష్ జెటేకర్ యూత్ కాంగ్రెస్ తాలూకాఉపాధ్యక్షులు కే గోవర్దన్. టీ.సిద్ధార్థ్ కాంగ్రెస్ నాయకు కార్యకర్తలు పాల్గొన్నారు

# మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు....హాజరైన ప్రముఖులు..






మెట్‌పల్లి అమృత్ తెలంగాణ మార్చి 20: మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టియుడబ్ల్యుజే. ఐజెయు ఆద్వర్యంలో రంజన్ సందర్భంగా శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పట్టణంలోని మక్కా మసీదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు, విలేకరులు పాల్గొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. పట్టణంలో అన్ని మతాల వారు సోదరభావంతో ఉంటారని.ప్రతి పండగను అందరూ కలిసి ఆచరిస్తారని మతాలకు అతీతంగా ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు.కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువాడి కృష్ణారావు, కౌన్సిలర్ లు ఖాజా అజీమ్, గుడికందుల అజయ్, నునుగొండ నరేష్, మాజీ కౌన్సిలర్ మహ్మద్ షాకీర్ సిద్ధికి, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు, టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

పట్టణంలోని అన్ని మసీదులు ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్స్ ఏర్పాటు.
ఈద్గా మైదానం వద్ద రేపు ఉదయం ట్రాఫిక్ ఆంక్షలు
ఈద్గా మైదానాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ.
రాత్రి నుండి కొనసాగనున్న బందోబస్తు ప్రక్రియ.





ట్రాఫిక్ ఆంక్షలు గురించి తెలియజేస్తున్న అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదిలాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని ఈద్గా మైదానం, మరియు మసీదులలో ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో దాదాపు 250 మంది సిబ్బందితో బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాత్రి నుండి పటిష్ట బందోబస్తు ప్రక్రియ మొదలవుతుందని, సిబ్బంది అందరూ అప్రమత్తమై ఉండాలని తెలిపారు. సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రేపు ఉదయం ఈద్గా మైదానం వద్ద రంజాన్ ప్రార్థనలు ఉండనున్న కారణంగా ట్రాఫిక్ డైవర్షన్ ఉండనున్నట్లు, ప్రజలు పట్టణంలోని అంతర్గత రోడ్లను, ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రత్యేకంగా పట్టణంలో పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రణయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు నిర్మల్‌లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు





అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ నిర్మల్ పట్టణంలోని ఈద్గం వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, రంజాన్ పండుగ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని ఈద్గం వద్ద ఉన్న ఈద్గా దగ్గర ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, పరిశీలించారు. అనంతరం ఈద్గం చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రార్థనకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతి భద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు రంజాన్ పండగ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లిం సహోదరులు ప్రార్థనలు చేసుకోవడానికి ఈద్గాను సందర్శిస్తారు,కావున దీన్ని దృష్టిలో ఉంచుకొని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, ప్రజల రాకపోకల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కోరుట్లలో అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



కోరుట్ల అమృత్ తెలంగాణ మార్చి 20: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో అప్పుల బాధతో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన చోటుచేసుకుంది. రాంనగర్‌కు చెందిన వీరమల్లి ప్రసాద్ (48) శుక్రవారం ఉదయం పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఐదు సంవత్సరాల క్రితం తన కుమార్తె వివాహం నిమిత్తం ప్రసాద్ సుమారు రూ.45 లక్షలు అప్పు తీసుకున్నాడు. అప్పులను తీర్చేందుకు తన ఇల్లు కూడా విక్రయించినప్పటికీ పూర్తిగా అప్పులు తీరలేదు. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల ఒత్తిడి కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై మృతుడి భార్య వీరమల్లి కావ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి:

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు సౌకర్యవంతంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, జిల్లాలోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల పనులకు సంబంధించి అధికారులతో, కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలలో విద్యార్థులు సౌకర్యవంతంగా బస చేసేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వసతి గృహాలలో ఏవైనా మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన వసతి గృహాలలో త్రాగునీరు, లైటింగ్, డ్రైనేజీ, పైకప్పు లీకేజీ మరమ్మత్తులు, గ్రీల్స్ ఏర్పాటు, విద్యుత్ సంబంధిత పనులు, లెవెలింగ్ పనులు, తదితర నూతన మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తుల పనులను చేపట్టాలని అన్నారు. పనులను ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని వివరించారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మర్యాదపూర్వకంగా కలిసిన ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి కొమరం కొటేష్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండలంలోని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన జిల్లా అధికార ప్రతినిధి కొమురం కోటేష్ ని నియమించినందుకు ఆడే గజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగినది. తనపై ఉంచిన నమ్మకాన్ని తూచా తప్పకుండా పాటిస్తానని కోటేష్ అన్నారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, అందులో భాగంగానే కొమరం కోటేష్ గారిని కాంగ్రెస్ పార్టీ గుర్తించి అదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి గా నియమించడం జరిగిందని ఆయన అన్నారు ఆయన వెంట నాయకులు , కార్యకర్తలు పాల్గొనారు

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

## పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ (కాండ్లి) గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆమె, ప్రతిరోజు పారిశుధ్యాన్ని మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పచ్చదనం పెంపొందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, ఇప్పటివరకు రాసిన పరీక్షలపై వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలను ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు. సబ్జెక్టులపై ఉన్న సందేహాలను వెంటనే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని చెప్పారు. పరీక్షల కాలం ముగిసేంతవరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసీల్దార్ ప్రభాకర్, ఎంఈవో వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉంది



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్ లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. ప్రజలెవరూ గ్యాస్ సిలిండర్ ల సరఫరాపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు తమ అవసరాలకు సిలిండర్ లు బుక్ చేసుకున్న నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ చేయబడతాయని చెప్పారు.

గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లవలసిన పనిలేదని అన్నారు. ఎక్కడ కూడా గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కొరత అంటూ వస్తున్న అసత్య వార్తలను ప్రజలు ఎట్టి పరిస్థితులలో నమ్మరాదని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా కోరారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు: కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె రంజాన్ మాసం క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ ఈ పండుగ సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఆకలి విలువను తెలుసుకొని పేదవారికి సహాయం చేయాలనే సందేశాన్ని రంజాన్ అందిస్తుందని అన్నారు. జిల్లాలో మత సామరస్యానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్ ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలు, మసీదుల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ముస్లిం సోదరులందరూ ఈద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొని ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# సూపర్ హాట్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది. ఇదిగో ఇక్కడిలా ఆరెంజ్ రంగు ఫ్లోరల్ దుస్తుల్లో అందాల ఆరబోతే పనిగా పెట్టుకుంది. క్లీవేజ్ షో సహా థైషో ఆద్యంతం కుర్రాళ్లలో సలపరం పుట్టిస్తుంది. సోఫాపై సగం మడిచిన కాలితో కాకలు రేపుతోంది. విరహావేదన భంగిమలో ఆద్యంతం ఆకట్టుకుంటుంది. షోల్డర్ లెస్ ఫ్లోరల్ క్యాజువల్స్ లో నేహా ఆహా అనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. నేహాశర్మ అభిమానులు ఆద్యంతం ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తూ మరింత హీటెక్కిస్తున్నారు.

# అక్కడా సౌత్ భామలు సత్తా చాటాలంటోన్న రెజీనా!




రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. సొంత భాష తమిళం అమ్మడిని బాగా ఆదుకుంది. వచ్చిన అవకాశాల్ని వినియోగిం చుకుని ఖాళీ లేకుండా పనిచేస్తోంది. ఆరేడేళ్లగా బాలీవుడ్ లో నూ సినిమాలు చేస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన జాట్ కేసరి చాప్టర్ 2 చిత్రాలతో మంచి విజయాలు అందుకుంది. నటిగా రెజీనా మరింత పరిణతి చెందింది. ఐటం పాటల్లో సైతం అలరిస్తుంది. తాజాగా రెజీనా సౌత్..నార్త్ భామలను ఉద్దేశించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే. నేను పంజాబీ అమ్మాయి పాత్ర పోషించలేను. పోషించినా అది పరిపూర్ణం కాదు. కానీ ఒక పంజాబీ అమ్మాయి సౌత్ లో ఎలాంటి పాత్ర వచ్చినా పోషించగ లదు. అలాంటి వారిని చాలా క్లోజ్ గా చూసాను. సొంత భాషలో సినిమాలు చేయడం ఏ నటికైనా కంపర్ట్ గానే ఉంటుంది. కానీ ఒకే భాషకు పరిమితమైతే నటిగా పరిపూర్ణం అయినట్లు కాదు. ఎలాంటి పాత్ర పోషించినా ఆ పాత్ర ప్రభావ వంతంగా ఉండాలి. రెజీనా మంచి పాత్ర పోషించిందని మాట్లాడుకోవాలి. అంత ప్రభావాన్ని చూప గలిగే స్థాయికి చేరుకోవాలనేది నా ఆకాంక్ష. సౌత్ భామలు నార్త్ లో ఎక్కువ సినిమాలు చేయాలని కోరుకుం టున్నాను. అందకు భాష అడ్డంకిగా మారకూడదు. 20 సంవత్స రాలుగా పరిశ్రమలో ఉంటున్నాను. 2018 నుండి హిందీ సినిమాలు చేస్తున్నాను. ఈ ప్రయాణంలో సౌత్ భామలు నార్త్ లో కనిపించింది చాలా తక్కువ.

అక్కడ పరిశ్రమలో మన వాళ్లను చూడాలనుకుంటున్నాను. నేను హిందీలో ప్రావీణ్యం సంపా దించాను. చదవగలను..రాయగలను. కానీ మరింత పర్ఫెక్షన్ కోసం హిందీ ట్యూటర్ కూడా ఉన్నారు. భాషపై ఎంత పట్టుంటే? అంతగా పరిశ్రమలో రాణించగలం అంది.

# అల్లర్ల కేసులో నటి అరెస్ట్... బిగ్ ట్విస్ట్ ఏమిటంటే..?

గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు.గత ఏడాది విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిలో ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా.. ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆమె పార్టీ అవామీలీగ్ మద్దతుదారులైన హిందూ మైనారిటీలు, వారిప్రార్థనా మందిరాలపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సమయంలో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హసీనాపై హత్య సహా పలు అభియోగాలపై కేసులు నమోదయ్యాయి. నాడు ఆమె బంగ్లా నుంచి పారిపోయి భారత్ వచ్చేశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నేతలతోపాటు, సన్నిహితులపైనా హత్య కేసులు పెట్టారు.ఈ సమయంలో ఆమెబయోపిక్ లో నటించిన నటిపైనా కేసు పెట్టడం గమనార్హం.అవును.గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఉదయం ఢాకా నుంచి థాయిలాండ్ కు వెళ్తుండగా.. షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లోని ఇమ్మిగ్రేషన్ చెక్ పాయింట్ వద్ద ఆమెను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు! ఈ సందర్భంగా స్పందించిన ఢాకా ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ యూనిట్ వర్గాలు.హసీనా దేశాన్ని వదిలి పారిపోయిన సమయంలో జరిగిన అల్లర్లలో ఆమెపై హత్యాయత్నం కేసు నమోదయ్యిందని, అందులో భాగంగానే అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని తెలిపాయి.



నేహామాలిక్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com